# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 191
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
ఏప్రిల్ 28, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## మొక్కలను రక్షించాలి

- మేయర్ గుండు సుధారాణి
- ఎల్లాపూర్ నర్సరీ ఆకస్మిక తనిఖీ



6లో..




వివరాలు2లో..

బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన రజతోత్సవ మహా సభ కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య మాటల యుద్ధానికి కేంద్ర బిందువైంది. బీఆర్ఎస్ పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. అయితే మహా సభ సక్సెస్ కాకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు పోలీసులతో కలిసి కుట్ర చేశారని, అడుగడుగునా ఆటంకాలు కల్పించారని, పోలీసులు మధ్యలోనే చేతులు ఎత్తేశారని, అయినప్పటికీ స్వచ్ఛందంగా లక్షలాదిగా జనం ప్రభంజనంలా తరలి వచ్చారని బీఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. దీనికి మేమేమీ తీసిపోమన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పై ఎదురుదాడికి దిగారు. ఎన్నికల్లో ఓడినా ఇంకా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదంటూ ఘాటుగానే విమర్శించారు. సభలో ఎవరినీ మాట్లాడనీయకుండా వన్ మ్యాన్ షోలాగా నిర్వహించారని ఎద్దేవా చేశారు. రజతోత్సవ సభతో ప్రజలకు ఒరిగిందేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే బీజేపీ సైతం కేసీఆర్ పై ప్రత్యక్ష దాడికి దిగింది. బీఆర్ఎస్ పతనం ఖాయమంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. బహిరంగ సభ ద్వారా ప్రజలను మభ్యపెట్టేందుకు కేసీఆర్ యత్నించారని ఆరోపించారు. ఏది ఏమైతేనేమి రజతోత్సవ సభ మూడు పార్టీల ముప్పేట దూషణలకు ఆలవాలమైందని చెప్పవచ్చు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

- పోటా పోటీ ప్రెస్ మీట్ లు
- ఒకరిపై మరొకరు దూషణలు
- మహా గర్జనను తలపించిన రజతోత్సవం అని ఒకరంటే..
- ఎన్నికల్లో ఓడినా బుద్ధిరాలేదంటూ మరొకరి విమర్శ
- బీఆర్ఎస్ పతనం ఖాయమన్న బండి



8లో..

## మూడు కుటుంబాలకు రూ.7.90 లక్షలు

భద్రత చెక్ లను అందజేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్



8లో..

## దేశానికి రోల్ మోడల్ గా ‘భూభారతి’

- భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టం
- మార్గదర్శకాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



## సివిల్స్ సాధించిన శివానికి సత్కారం

ఆల్ ఇండియా సివిల్ ర్యాంక్ 11 సాధించి ఓరుగల్లు ఘన కీర్తిని నలు దిశలా చాటిన సాయి శివానిని సోమవారం సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ కలసి అభినందనలు తెలిపారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ త్రిపురనేని గోపీచంద్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆమెను కలిసి ‘శ్రీ సాయి సచ్చరిత’ నిత్య పారాయణ పుస్తకాన్ని బహుకరించారు. తన సర్వీసులు పేద, బడుగు వర్గాల ప్రజలకు అందించి మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి శివాని తల్లిదండ్రులు బండారు సాయినారాయణ తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, బాలసముద్రం

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, ఏప్రిల్ 28, 2025

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- మహా గర్జనను తలపించిన రజతోత్సవం అని ఒకరంటే..
- ఎన్నికల్లో ఓడినా బద్ధిరాలేదంటూ మరొకరి విమర్శ
- బీఆర్ఎస్ పతనం ఖాయమన్న బండి

## పోటా పోటీ ప్రెస్ మీట్ లు , ఒకరిపై మరొకరు దూషణలు




**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ సందర్భంగా కేసీఆర్ రెచ్చిపోయారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు కేంద్రంలోని బీజేపీపై విమర్శల అస్త్రం సంధించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకుపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే అథఃపాతాలానికి తీసుకుపోయారని విమర్శించారు. అదే విధంగా కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ 11 పైసలు కూడా రాష్ట్రానికి ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఆయన వ్యాఖలతో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కేసీఆర్ పై, బీఆర్ఎస్ ముప్పేట దాడికి దిగాయి. అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ దయతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన విషయం మరువరాదంటూ అధికార పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే తెలంగాణలో బీఆర్ఎస్ పతనం ఖాయమని జోస్యం చెప్పారు.

### అగ్రగామిగా నిలిపాం.. - దాస్యం వినయ భాస్కర్

60 సంవత్సరాల తెలంగాణ కలను సహకారం చేసింది కేసీఆర్ అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వినయ భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభకు లక్షలాదిగా తరలి వచ్చి గ్రాండ్ సక్సెస్ చేసిన ప్రజానికానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామిగా కేసీఆర్ నిలిపారన్నారు. 25 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీని..కేసీఆర్ ను మూడు భాగాలుగా చూడవచ్చన్నారు. ఒకటి.. 14 ఏండ్ల పాటు తెలంగాణ అంతా తిరిగారు.. ఆణువణువూ క్షుణ్ణంగా తెలుసు కున్న వ్యక్తి లని, రెండు..10 ఏండ్ల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రభాగాన నిలపాడని, మూడు.. ఇప్పుడు 16 నెలలుగా ప్రజల తరపున ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారన్నారు. కేసీఆర్ కు ప్రజల కష్టసుఖాలు తెలిసు కాబట్టే ప్రజలు అడగకపోయిన ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సభకు ఎంతోమంది సైకిల్లపై, ఎడ్ల బండ్లపై, పాదయాత్రగా, ఆటోలలో వచ్చి విజయవంతం చేశారన్నారు.

### కోర్టు ద్వారా అనుమతి - పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించేందుకు మేము అనుమతి కోసం దరఖాస్తు చేసి 10 రోజులు గడిచినా పర్మిషన్ ఇవ్వలేదని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మేము కోర్టు ద్వారా అనుమతులు తెచ్చుకున్నామన్నారు. సభ నిర్వహణలో పోలీసుల సహకారంకోసం రెండు వేల మందికి కమిషనర్ కు డబ్బులు కట్టినా 200 మంది కూడ రాలేదన్నారు. ఏ ఒక్క పోలీస్ అధికారి సహకరించకున్నా మా కార్యకర్తలే కష్టపడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సభ సక్సెస్ చేశారన్నారు. మేము బారికేడ్ లు పెట్టమని చెప్పిన ప్రాంతంలో కాకుండా వారు ఎక్కడెక్కడో పెట్టి మమ్ములను ఇబ్బందులకు గురి చేశారని దుయ్యబట్టారు. సాధారణంగా ఆర్టీఓ వాళ్లు ఆదివారం డ్యూటీ చేయరు.. కానీ నిన్న రోడ్డు పైకి వచ్చి డ్యూటీ చేశారని ఆరోపించారు. భూపాలపల్లిలో ఎన్నడూ లేని విధంగా జాబ్ మేళాకు బస్సులు పెట్టి, భోజనం పెట్టి మా సభను ఫెయిల్ చేయాలని కుట్ర చేశారన్నారు. హసన్ పర్తి వద్ద ట్రాఫిక్ జాం చేస్తే అక్కడి నుంచి ప్రజలు నడుచుకుంటూ వచ్చారున్నారు. కోట్ల మంది చూసే క్రికెట్ ను కూడా కాదనుకొని కేసీఆర్ ప్రసంగాన్ని టీవీల్లో చూశారన్నారు. సభకు సహకరించి రైతులు భూములు ఇచ్చారు.. వారికోసం కాలువలు, రోడ్లు అన్ని సెట్ చేసే బాధ్యత మాదే.. మీ పొలాల గట్లు కూడా మేము చూసుకుంటాం అంటూ పోచంపల్లి హామీ ఇచ్చారు.

### చారిత్రాత్మక సభ :
**- పెద్ది సుదర్శన్ రెడ్డి**

సభ ను విఫలం చేయాలనీ కుట్రలు పన్నిన రేవంత్ ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు అన్నారు. సభ గా విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నడూ కూడా డ్యూటీలు చేయని ఆర్టీఓలు నిన్న రోడ్లపై చెకింగ్ లు చేశారన్నారు. స్కూల్ బస్సులకు ఫైన్ లు వేయటం.. వరంగల్ స్కూల్ యజమానులు స్వచ్ఛందంగా... బస్సులు ఇస్తే వారికీ ఇబ్బందులు చేశారు. ప్రజలను చెకింగ్ పేరుతో నడిపించారన్నారు. నా నియోజకవర్గంలో ఒక్క స్కూల్ యజమాని బస్సు ఇవ్వకుండా చేశారన్నారు. వరంగల్ రోడ్డు వెంట మేము ట్రాఫిక్ డ్యూటీ చేశామన్నారు. మీరు చేసే డ్యూటీ అధికార పార్టీ కోసమేనా అని ప్రశ్నించారు.



### ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కేసీఆర్
**- బండి సంజయ్**

బీఆర్ఎస్ వజ్రోత్సవ సభతో దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కేసీఆర్ ఉన్నారని విమర్శించారు. బీఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి అని పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు.



## ఎన్నికల్లో ఓడినా బుద్ధి రాలే: పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి


**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలను జీర్ణించుకోలేకే వారిని ఎన్నికల్లో ఓడించినా బుద్ధి రాలేదని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. హనుమకొండ జిల్లా డీసీసీ భవన్ లో సోమవారం హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్సీ అమర్ అలీ ఖాన్, వినయ్ రెడ్డి, హైమద్, పులి అనిల్ కుమార్, ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు. కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావుతో నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు, నేతలపై విమర్శలు చేయడానికే సభ పెట్టారని దూషించారు. పెద్ద ఎత్తున జరిగిన సభలో ఎవ్వరినీ మాట్లాడనీయలేదని దుయ్యబట్టారు. కేసీఆర్ అధికారంలో ఉండి చేయలేని ఎన్నో పనులరె కాంగ్రెస్ చేసి చూపించిందన్నారు. రాష్ట్రంలో కోటి కార్డుల ద్వారా 3.10 కోట్ల మందికి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుంది నిజం కాదాఅని ప్రశ్నించారు. పేద ప్రజలపైన ప్రేమ ఉంటే మీరు ఎందుకు సన్న బియ్యం పంపిణీ చేయలేదంటూ ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒకే ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేశారని, అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. 10ఏళ్ల పాలనలో వారి అవినీతి, అక్రమాలకు అధికారులను వాడుకున్నారన్నారు. అప్పుడు కేసీఆర్ కు వత్తాసు పలికిన అధికారులు కొందరు దేశం విడిచి పారిపోగా మరికొందరు జైలుకు వెళ్తున్నారన్నారు. చత్తీస్ ఘడ్ అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్న కేంద్రం వెంటనే ఆపరేషన్ కాగర్ ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలన్నారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకుల నుంచి అబ్జర్వర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ కూచన రవళి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, యూత్ రాష్ట్ర నాయకులు తక్కలపల్లి సాగరిక–రమాకాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్, కొరివి పరమేష్ తో పాటు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, డివిజన్, గ్రామ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, ఏప్రిల్ 28, 2025



## బాధితుడికి రూ.10వేల ఆర్థిక సాయం

**వరంగల్ వాయిస్, రేగొండ :** జిల్లాలో ఆపదలో ఉన్న పేద కుటుంబాల బాధితులకు ఆర్థికంగా భరోసాను జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ అందజేస్తూ పేదల పెన్నిధిగా నిత్యం తన వంతు సహాయ సహకారాలను అందజేయడంలో జయశంకర్ ఫౌండేషన్ వారు నిలుస్తున్నారు. ఇటీవల రేగొండ మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఎరుకల కుటుంబానికి చెందిన యువకుడు కూరాకుల వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వెంకటేష్ కుటుంబం నిరుపేద లైన హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయిస్తున్న విషయాన్ని వరంగల్ వాయిస్ , దినపత్రికలో ప్రచురింప ద్వారా తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి సోమవారం ఆస్పత్రికి వెళ్లి బాధితున్ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నిరుపేద కుటుంబనికి చెందిన తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రేగొండ మండల యూత్ అధ్యక్షులు కూరాకుల వెంకటేష్ గత 3 రోజుల క్రితం బైక్ ఆక్సిడెంట్ జరిగి హన్మకొండ గార్డెన్ హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో ఉండి ఐసియు లో చికిత్స తీసుకుంటున్న వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిలు హాస్పిటల్ కి మారుతి వచ్చి అతని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ,వారి కుటుంబనికి రు 10,000 ఆర్థిక సాయం అయిలి మారుతీ అందజేశారు. ఆపదలో ఉన్న బాధితుని విద్య ఖర్చులో నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల జయశంకర్ ఫౌండేషన్ సంస్థ మా దృష్టిలో మాకు దేవుడితో సమానమైన మీకు మా ఎరుకల సంఘం నుండి రుణపడి ఉంటామని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి, వెంకటేష్ కుటుంబ సభ్యులు చైర్మన్ మారుతికి అభినందనలు తెలిపారు. జిల్లాలో అనేకమంది బాధితులకు జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలో పలువురికి పేదల పెన్నిధిగా నిలుస్తున్నారని సహాయం పొందిన వారు పేర్కొంటున్నారు.

## కేసీఆర్ ప్రసంగంలో పస లేదు : సీఎం రేవంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బీఆర్ఎస్ రజతోత్సవ సభలో భాగంగా కేసీఆర్ ఇచ్చిన ప్రసంగంపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ స్పీచ్‌లో అసలు పసలేదని, తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల వల్ల ఉన్న కడుపుమంటే కనిపిస్తోందంటూ మండిపడ్డారు. అంతేకాకుండా కర్రెగుట్ట ఆపరేషన్ ఆపాలని, శాంతి చర్చలకు తాము సిద్ధమంటూ మావోలు పంపిన లేఖపై కూడా స్పందించారు. ఈ శాంతి చర్చల విషయం పై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇస్తామని, ఆ తర్వాత ఈ విషయంలో ఎలాంటి స్టాండ్ తీసుకో వాలో డిసైడ్ అవుతామని చెప్పారు. శాంతి చర్చల అంశం పై పార్టీ హైకమాండ్ కి కూడా సమాచారం ఇస్తాం. పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలి. అధిష్టానం కి పీస్ కమిటీ రిక్వెస్ట్ నీ పంపిస్తాం. ఆ వ్యవహారం అంతా జానారెడ్డి.. కేకే చూస్తారు. కేసీఆర్ కి నేను సీఎం అయిన రెండో రోజే గుండె పగిలింది. ఇప్పుడు రాష్ట్రం లో జరుగుతున్న అనర్థాల కు కేసీఆర్ కారణం. ఖజానా అంతా లూటీ చేసింది ఆయన కాదా..? కేసీఆర్ స్పీచ్ అంత అక్కసు తో మాట్లాడినట్టు ఉందన్నారు. కేసీఆర్ సభకు ఎన్ని అంటే అన్ని బస్సులు ఇచ్చాం. ఆర్‌టీసీకి ఆదాయం కూడా వచ్చింది. బస్సులు ఆపితే సభ ఆగిపోతుంది అని అనుకునేంత ఆలోచన వాళ్ళది'' అని అన్నారు. ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ కు వాళ్ళు కనీసం బస్సులు కూడా ఇవ్వలేదు. నిన్న కేసీఆర్ తన అక్కసు మొత్తం కక్కాడు. కేటీఆర్, హరీష్ లను పిల్లగాల్లు అని కేసీఆర్ అన్నాడు. మరి ఆ పిల్లగాళ్ళను అసెంబ్లీ కి ఎందుకు పంపిస్తున్నాడు. కేసీఆర్ స్పీచ్ లో పస లేదు సంవత్సరన్నరగా పథకాలు తీసుకొచ్చాం... ఇప్పుడు వాటన్నిటిని స్ట్రీమ్ లైన్ చేస్తున్నాం. కగార్ అంశం పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. కగార్ పై మా పార్టీ నిర్ణయం తీసుకున్నాక.. ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం.

# ప్రజావాణికి 53 దరఖాస్తులు

- వాటిని సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**వరంగల్ వాయిస్, ములుగు :** పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను



సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జనగామలో 58 దరఖాస్తులు..

**వరంగల్ వాయిస్, జనగామ :** సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓ వెంకన్నలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన వారి నుండి వివరాలను తెలుసుకొని..తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై 58 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మన్సూర్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో ఫార్మసీ ఆఫీసర్స్ పాత్ర కీలకం

- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్
- డీహెచ్ కు రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్స్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ బి.రవీంద్రనాయక్ ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఫార్మసీ ఆఫీసర్ గా రావడానికి సహకరించినందుకు పూల భోకే, శాలువా, స్వీట్స్, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. డీహెచ్ ఆఫీస్ ఎదుట పెద్ద ఎత్తున బాణ సంచా కాల్సి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసీ ఆక్ట్ 1948,సెక్షన్ 42 అమలు చేయాలని, ప్రధాన సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. డీఎంఈ డాక్టర్ నరేందర్ కుమార్, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్ కూడా పూల భోకెలు ఇచ్చి స్వీట్స్ పంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు, కోశాధికారి యాదయ్య, గౌరవ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, పరబ్ కుమార్, మహేష్, అడ్వాజర్ ముత్తార్ మోహినూద్దీన్, అహ్మదుల్లా ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయ్ ప్రసాద్, ఖలీల్ హుస్సేన్, శ్రీధర్ రెడ్డి, అలీ, జాయింట్ సెక్రటరీలు చంద్రయ్య, దుర్గం అఖిల్, శ్రీశైలం, హన్మకొండ జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా సెక్రటరీ ఎం.అవినాష్, రాజేందర్, అరుణ జ్యోతి, పద్మజ, పార్వతి, అజయ్ కుమార్, రాఘవేందర్, రాబర్ట్ బ్రూస్, శ్రీనివాస్, రాధిక అలేఖ్య, పద్మజ, వనిత, కళ్యాణ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

- బీజేపీ మహిళా విభాగం డిమాండ్
- వరంగల్ చౌరస్తాలో ఆయన దిష్టి బొమ్మ దహనం




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మహాలక్ష్మి స్వరూపులైన ఆడపిల్లలను ఆడపోరీలు అంటూ సంభోదించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ మహిళా విభాగం డిమాండ్ చేసింది. ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మహిళలను కించ పరిచేలా ఆడపోరీలు అంటూ ప్రస్తావించడాన్ని వారు తప్పు పట్టారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచన మేరకు సాయంత్రం 4 నాలుగు గంటలకు వరంగల్ చౌరస్తాలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్ప, మహిళా మోర్చా నాయకురాలు మార్త ఉషారాణి, రేపల్లి స్వర్ణజా, మంతెన అపర్ణ, నిహారిక, రాజేశ్వరి, దేవిక, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఓయాసిస్ పాఠశాలలో రూబీ జూబిలి వేడుకలు

- పాల్గొన్న సినీ గేయ రచయిత చంద్రబోస్, విశ్రాంత ఐపీఎస్ లక్ష్మీనారాయణ




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్ లోని ఒయాసిస్ పాఠశాల 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఒయాసిస్ రూబీ జూబిలీ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకలకు అతిథులుగా విచ్చేసిన రిటైర్ట్ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తరగతి గదిలో భారత దేశ భవిష్యత్తు ఆధారపడుతుందని పాఠశాలలు ప్రయోగశాలలుగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు సమయం సంస్కారం విలువలు తల్లిదండ్రులు నేర్పించాలని తెలిపారు. అమ్మానాన్నలు గురువుల ప్రోత్సాహంతో నరేంద్రుడు వివేకనందునిగా గొప్ప పేరు సంపాదించుకున్నాడని వివరించారు. విద్యారంగంలో వినూత్న మార్పులకు ఉపాధ్యాయులే నవ్య విద్యా సేద్యాన్ని చేయించి విద్యార్థులకు ఆధునిక అభ్యసన అధ్యయన విధానాలను నేర్పుతూ ఒయాసిస్ పాఠశాల ఎదగడం అభినందనీయమని తెలిపారు. అతిథులుగా విచ్చేసిన ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయ రచయిత కె.చంద్రబోస్ మాట్లాడుతూ వరంగల్ నేల గాలి, నీరు, సంస్కృతి వాతావరణంలో పుట్టడం గర్వపడుతున్నానని తెలిపారు. వరంగల్ పోరాట పటిమ కలిగిన చల్లగరిగ గ్రామంలో పుట్టి 870 సినిమాలకు 3800 పాటలు వ్రాయడం జరిగిందనీ. సాహిత్యంపై పట్టుదల సాధన విషయాలను వివరించారు. 95 భారత చిత్రానికి అస్కార్ అవార్డు రావడం అందరి కృషిని తెలిపారు. సృజనాత్మకత విలువల తూకంలో అధ్యయన మార్గాలను వేసి అర్థవంత అభ్యాసం చేసి సమగ్ర పాఠ్యరూపకల్పనతో సంస్కరణ ప్రణాళిక సరళిలో విద్యార్థులను నవ డిజిటల్ యుగమునకు విద్యార్థులను సిద్ధం చేయడం హర్షణీయమని తెలిపారు. వేడుకలకు అధ్యక్షత వహించిన ఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జె.యస్. పరంజ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థినిన ప్రయోజకునిగా ప్రగతి బాటలో నడిపించుటకు విపత్కర పరిస్థితుల్లో వినూత్నంగా ఆలోచన చేసి ఒయాసిస్ విద్యా క్షేత్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలలో పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన నాయకులను, పూర్వ ఉపాధ్యాయులను తదితరులను సన్మానించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరింపజేశాయి. ముఖ్యంగా రూబీ జూబిలీ రూపకల్పన నృత్యం ఆకర్షణీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుండి పూర్వ విద్యార్థులు, ఇతర రాష్ట్రాల నుండి విద్యావేత్తలు, వివిధ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## జీడబ్ల్యూఎంసీ ప్రజావాణికి 115 అర్జీలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిషరించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే అధికారులను ఆదేశించారు. సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు వచ్చాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడేకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిషరించాలని కమిషనర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 20 అర్జీలు ఇంజనీరింగ్ విభాగానికి కాగా ఏడు హెల్త్ సానిటేషన్ కు, 17 ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ), 52 టౌన్ ప్లానింగ్ విభాగం, 14 తాగు నీటి సరఫరా, రెండు ఎలక్ట్రికల్, మూడు ఇతర విషయాలకు చెందినవి వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ఓ లక్ష్మా రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు రాజేశ్వర్, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### కలెక్టరేట్ లో 136 ..

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, పిడి హౌసింగ్ గణపతిలు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో శాఖల వారీగా 136 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబంధించిన 45 దరకాస్తులు స్వీకరించి, ఆయా దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వాకర్స్ నిరసన

- ట్యాంక్ బండ్ మూసివేయడంపై ఆగ్రహం
- హంటర్ రోడ్డులో వాహనాల అడ్డగింత
- పోలీసుల మధ్యవర్తిత్వంతో శాంతించిన వాకర్స్


**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిత్యం వాకింగ్ కు భద్రకాళి ట్యాంక్ బండ్ మీదికి వచ్చే వారికి సోమవారం ఊహించని పరిణామం ఎదురైంది. గత కొంత కాలంగా డబ్బులు చెల్లిస్తేనే బండ్ లోకి అనుమతిస్తానంటూ హెచ్చరికలు జారీ చేస్తూ వస్తున్న యాజమాన్యం సోమవారం ఉదయం ఒక్క సారిగా గేట్లు మూసి వేయడంతో వాకర్స్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వాలే ఆరోగ్యం కోసం వాకింగ్ చేయాలని సూచిస్తుంటే బండ్ కాంట్రాక్టర్ మాత్రం అడ్డుకోవడంపై మండి పడ్డారు. హంటర్ రోడ్డులోని ప్రధార రహదారిపైకి చేరి బండ్ యాజమాన్యానికి నిరసనగా ధర్నా నిర్వహించారు. దీంతో రోడ్డుపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని వాకర్స్ తో చర్చలు జరిపారు. బండ్ మేనేజర్ తో సంప్రదింపులు జరిపి అనుమతి ఇచ్చారు. దీంతో శాంతించని వాకర్స్ దీనికి శాశ్వత పరిష్కారం కావాలంటూ ప్రధాన గేటు వద్ద నిరసన తెలిపారు. మేనేజర్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. మహిళలతో అసభ్యంగా వ్యవహరించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇకపై వాకర్స్ ను ఎట్టి పరిస్థితిలో అడ్డుకోమంటూ హామీ ఇచ్చిన తర్వాతే అందరూ బండ్ లోపలికి ప్రవేశించారు. మున్ముందు గేటు వేస్తే బద్దలు కొట్టుకొని లోనికి ప్రవేశిస్థామంటూ హెచ్చరికలు జారీ చేశారు.



# టెర్రరిస్టుల ఆగడాలు అరికట్టాలి

## పెహల్గాం మృతులకు సంతాపం

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** విహార యాత్రకు పోయిన వారిపై విచక్షణా రహితంగా తుపాకులతో దాడి చేసి హత్య చేయడాన్ని ప్రయదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు గౌడ రమాదేవి తీవ్రంగా ఖండించారు. 26మంది అమాయకులను పొట్టన పెట్టుకొని వారి కుటుంబాలను దిక్కులేని వారిగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం శక్తి సదన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పెహల్గాం మృతుల కుటుంబాకు తమ ప్రఘాడ సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ సిబ్బంది పి.పద్మ, జి.జయశ్రీ, కె.సుజాత, టి.సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో రైతులు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ శివారులో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డిల సమక్షంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేసిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మెరుగైన విద్యుత్ సేవలను అందించాలనే ఉద్దేశంతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ. 2.14 కోట్ల వ్యయం తో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నివాసాలకు, వ్యవసాయానికి అందించే విద్యుత్ సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేవన్నారు. అప్రకటిత విద్యుత్తు కోతలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు.

ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యుత్ అంతరాయం ఉండదన్నారు. అన్ని విద్యుత్ కేంద్రాలను ఆటోమేషన్ చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన కరెంటును ఇవ్వడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. లాస్ట్ విద్యుత్తు సరఫరా లో మెరుగైన సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉప కేంద్రానికి భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రానికి భూములు ఇచ్చిన రైతులతో పాటు విద్యుత్ శాఖ అధికారులకు రైతులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, విద్యుత్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో 29 నుంచి కళ్యాణ బ్రహ్మోత్సవాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 29 నుంచి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈ మేరకు పోస్టర్ ను ఆవిష్కరించారు. భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో నగర ప్రజలతో, చుట్టు పక్కల ప్రాంతాల వారు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రుతు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శేషు భారతితోపాటు ప్రధాన అర్చకులు శేషు ఆలయ సిబ్బంది విజయ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంట దగ్ధం

- కౌలు రైతు కన్నీటి పర్యంతం
- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

**వరంగల్ వాయిస్, దామెర :** ఎకరం విస్తీర్ణంలో వేసిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి అయిన సంఘటన దామెర మండలంలోని ఒగ్లాపూర్ లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, రైతు తెలిపిన వివరాల ప్రకారం ఒగ్లాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కూతాటి కిష్టయ్య గత మూడు సంవత్సరాలుగా ఊరుగొండ రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 3o9,310లో గల మూడెకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో యాసంగిలో మొక్కజొన్న పంట వేయగా మొక్కజొన్నను పొట్టు తీసిన క్రమంలో రెండు మూడు రోజులు ఎండాలని చేనులో ఉంచగా గుర్తుతెలియని వ్యక్తి వేసిన నిప్పుకు ఎకరం మొక్కజొన్న వరకు కాలిపోయిందని తెలిపారు. మొక్కజొన్నతో పాటు కరెంటు వైర్లు, స్టార్టర్ డబ్బా, కొన్ని పైపులు కాలిపోయి రూ.50వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. పెట్టుబడి కౌలు ఖర్చులు వస్తాయని అనుకుంటున్నా సందర్భంలో కాలిపోవడంతో అప్పుల పాలయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి తమకు నష్టపరిహారం అందించే విధంగా అధికారులు సహాయం చేయాలని ఆయన కోరారు.

# ఇద్దరు ఇన్ స్పెక్టర్ల బదిలీ

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు పోలీస్ ఇన్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో ప్రస్తుతం సీసీఎస్ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న ఎల్.రఘును నర్సంపేట ఇన్ స్పెక్టర్ గా బదిలీ చేయగా, ప్రస్తుతం నర్సంపేట ఇన్ స్పెక్టర్ గా ఉన్న డి.రమణమూర్తిని సీసీఎస్ కు బదిలీ చేశారు.



# పునరావస ప్యాకేజీ కల్పించాలి

- కలెక్టర్ కు పరశురాం పల్లి వాసుల వినతి

**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని పరశురాంపల్లి గ్రామస్తులకు పునరావస ప్యాకేజీ కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వేడుకున్నారు. 2002, 2003 సంవత్సరంలో పరశురాంపల్లి గ్రామ పరిధిలో బొగ్గు సేకరణ ప్రారంభించారు. దీంతో స్థానికులకు ఉపాధితోపాటు పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా మా ఊరిలోని వ్యవసాయ భూమికి 99 శాతం పరిహారాన్ని ఇచ్చి సింగరేణి సంస్థ ఓసీ-3 ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకుంది. ఈ ఓసీ ద్వారా పరుశురాంపల్లి గ్రామం దుమ్ముతో నిండుకొంటుందన్నారు. ఇక్కడి భూముల్లో పంటలు పండక పోవడంతో పాటు స్థానికులు శ్వాస కోస వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. బాంబు బ్లాస్టింగ్ తో పలు ఇండ్లు పగుళ్లు వచ్చి కూలడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రామస్తులు గతంలో ఎమ్మెల్యేతోపాటు సింగరేణి అధికారులను పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. మా గ్రామానికంటే వెనుక ప్రపోజల్ వచ్చిన గ్రామాలకు పునరావాసం, ప్యాకేజీ కల్పించారు. మాకెందుకు కల్పించడంలేదని ఆరోపించారు. ఈ మేరకు భూపాలపల్లి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.




# మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా కనక రాములు

## పద్మాక్షి కాలనీలో నూతన కమిటీ ఎన్నిక

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ పద్మాక్షి కాలనీ రోడ్ లోని కాకతీయ మున్నూరు కాపు సంఘం 26వ సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మాక్షి కాలనీ రోడ్ లోని సంఘ భవనంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా తోట కనక రాములు, ఉపాధ్యక్షులుగా తోట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తోట ప్రకాష్, సహాయ కార్యదర్శిగా బొల్లం అశోక్, కోశాధికారిగా బండారి మహేందర్, డైరెక్టర్లుగా కొండ్ర సతీష్, సానం జగదీష్, తోట రమేష్, మందాటి మహేందర్, ఆడిటర్ గా సారంగపాణి, గౌరవ అధ్యక్షులుగా టి.వెంకన్న, ఎం.బాబు ఆడిటర్ గా కర్రే సుదర్శన్ ఎన్నికయ్యారు. 2025-27 సంవత్సరానికి గాను కార్యవర్గం కొనసాగుతుందని ప్రకటించారు. మృతి చెందిన సభ్యులకు రూ.25 వేలు, సాధారణ అప్పు పరిమితిని రూ.3 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

# మొక్కలను రక్షించాలి

- మేయర్ గుండు సుధారాణి
- ఎల్లాపూర్ నర్సరీ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో ఎల్లాపూర్ లో నిర్వహిస్తున్న నర్సరీని నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పెంచుతున్న మొక్కల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజూ నీళ్లు పోయాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది నిర్వహిస్తున్న డ్యూటీ నిర్వహణ విధానంతో పాటు సమయ పాలన పాటిస్తున్నారా? నర్సరీలో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల జాతుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి నర్సరీలో ఉపయోగిస్తున పనిముట్ల, సంబంధ వివరాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న గ్రీన్ షెడ్ ను విస్తరించి మొక్కలు అన్ని నీడలో ఉండేలా చూడాలని, అదనంగా సిబ్బందికి అవసరమగు పనిముట్లు కల్పించాలని హార్టికల్చర్ అధికారి రమేశ్ ను చరవాణిలో మేయర్ ఆదేశించారు.

# ఇది రజతోత్సవ సభ కాదు..

- తెలంగాణ అమరవీరులను మరిచిన అయ్యా కొడుకుల సభ
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేసీఆర్ అసలు రంగు బయటపడింది.. నక్సలైట్లు అమాయకపు ప్రజలను చంపినప్పుడు మాట్లాడని కేసీఆర్ ఇప్పుడు వాళ్లకు వత్తాసుగా మాట్లాడటం చూస్తుంటే విడ్డురంగా ఉందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ అన్నారు. నక్సలైట్ల మనస్తత్వం కేసీఆర్ ది. అందుకే అమాయకపు తెలంగాణ ప్రజలను పదేళ్లు పిడించి, హింసించారన్నారు. 11 ఏళ్లల్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులపై లెక్కలు చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం.. ఎప్పుడు.. ఎక్కడికి.. రావాలో టైమ్, ప్లేస్ నువ్వే డిసైడ్ చేయాలంటూ సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పిచ్చి కూతలు కుస్తేనే ప్రజలు ఫామ్హౌస్ లో కూర్చోబెట్టారన్నారు. అయినా ఇలాంటి అబద్దాలు ఇంకా చెప్పి తన పార్టీ కార్యకర్తలను కూడా మోసం చేస్తున్నాడన్నారు. నిన్నటి సభలో కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ సార్ కు కనీసం నివాళులు కూడా అర్పించకుండా అవమానించిండన్నారు. కనీసం వాళ్ల ఫొటోలు కూడా పెట్టలేదని దుయ్య బట్టారు. కేసీఆర్ సభలో ఖాళీ కుర్చీలు తప్ప ఏమీ లేదన్నారు. అదంతా డొల్ల మీటింగ్ అన్నారు. కేసీఆర్ హెలికాప్టర్ లో వచ్చేటప్పుడు కాళీ కుర్చీలు చూసి గంట పాటు కిందనే కూర్చున్నాడని విమర్శించారు. ఇక నిండేలా లేదు అని అందరు వచ్చి బతిమిలాడి వేదికమీదకు తసుకుపోయారన్నారు. కేసీఆర్ ఉపన్యాసంలో పసలేదన్నారు. తెలంగాణకు ఆనాడైనా ఈనాడైన విలన్ నెంబర్ 1 కాంగ్రెస్ అని కేసీఆర్ అంటున్నాడు. విలన్ నెంబర్ 2 కేసీఆర్ అని తెలంగాణ ప్రజలు అంటున్నారన్నారు. మహిళలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. మహాలక్ష్మి స్వరూపాలైనా ఆడపిల్లలను ఆడపోరీలు అని అవమాన పరిచాడని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అయ్యా కొడుకుల పార్టీ అయిందన్నారు. నిన్న వేదికపైన, వేదిక ముందు, వేదిక బయట మొత్తం అయ్యాకొడుకులే దర్శనమిచ్చారన్నారు. అల్లుడు హరీష్, కూతురు కవితను అయ్యాకొడుకులు కలిసి ఖతం చేసే పనిలో ఉన్నారని రవి కుమార్ విమర్శించారు.

# ఘనంగా పోషణ పక్షం ముగింపు

- లెక్టర్ దంపతుల చేతుల మీదుగా సామూహిక శ్రీమంతం
- చిన్నారులకు అన్న ప్రసన, గ్రాడ్యుయేషన్ పట్టాలు అందచేత



**వరంగల్ వాయిస్, జనగామ :** విద్యార్థుల్లో పోషకలోపం లేకుండా చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగులు, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణపక్షం ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ..పోషణ పక్షం కింద వివిధ కార్యక్రమాలు ఈ నెల 8 నుంచి 22 వరకు జిల్లాలో ఘనంగా జరిగాయన్నారు. స్వయం పరిశుభ్రత , రక్త హీనత, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో విస్తృతంగా అంగన్వాడీ నిర్వాహకులు అవగాహన కల్పించారన్నారు. ప్రైవేట్ కు దీటుగా అంగన్వాడీ స్కూల్ లో ప్రీ ప్రైమరీ బోధన చాలా మెరుగు పడిందన్నారు. అంగన్వాడీ టీచర్ లు చాలా అప్ డేట్ అయ్యి చిన్న పిల్లలకు ఆసక్తి కరంగా బోధిస్తున్నారన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీలకు కలెక్టర్ దంపతులు రిజ్వాన్ బాషా షేక్, సయ్యద్ అమీన్ చేతుల మీదుగా సామూహిక శ్రీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన్న, అంగన్వాడీ ప్రి ప్రైమరీ స్కూల్ లోని మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించారు. అదేవిధంగా 9 మంది దివ్యంగులకు అర్థిక ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి రూ.50 వేలచొప్పున చెక్కులను అందించారు. ట్రాన్స్ జెండర్ వెల్ఫేర్ యాక్ట్ కింద జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ఏడుగురు ట్రాన్స్ జెండర్ లకి గుర్తింపు కార్డు, సర్టిఫికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్, జిల్లా చేనేత, జౌలి శాఖ అధికారిని చౌడే శ్వరి, సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.

### భూభారతితో భూ సమస్యల పరిష్కారం..

దేవరుప్పుల మండలంలోని ఎంఎంఆర్ గార్డెన్ లో భూ భారతి చట్టం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై రైతుల సందేహాలను, సమస్యల గురించి మాట్లాడి నివృత్తి చేశారు. అనంతరం భూమి భారతి చట్టం గురించి కలెక్టర్ వివరిస్తూ ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అండాలు, సివిల్ సప్లై డీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాలేజా.. కోచింగ్ సెంటరా..?

### వేదాంతు జూనియర్ కళాశాలపై ఫిర్యాదు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటర్ అడ్మిషన్లు తీసుకుంటున్న 'వేదాంతు' జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్ డీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి గోపాల్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రీ మాట్లాడుతూ... హనుమకొండ నగరం నడి బొడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా వేదాంతు లెర్నింగ్ సెంటర్ పేరుతో ప్రచారం చేస్తూ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తోందన్నారు. వేదాంతు జూనియర్ కాలేజీపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పొలబోయిన రాజు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.




# సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**వరంగల్ వాయిస్, మల్హర్ :** ఐక్య రాజ్య సమితి 2025 సంవత్సరమును అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించిన సందర్భంగా సోమవారం మండలంలోని తాడిచెర్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్ రావు, డైరెక్టర్ లు సంగెం రమేష్, వొన్న తిరుపతి రావు, మాచర్ల సురేష్, బానోతు సర్వ నాయక్, సుంకు రామన్న, కో ఆప్షన్ మెంబర్స్ కటకం శ్రీనివాస్, మేకల రాజయ్య, మెరుగు రాజయ్య, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటరాజం, సీఈఓ సంతోష్ , సహకార సంఘం సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.




# డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమాన


**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఐదుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ.3 వేలు జరిమాన విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 19 మందికి రూ.21 వేల జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు.



# అమెరికాలో.. కన్నప్ప ప్రచారం

మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు

మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.



# సమంత శుభం ట్రైలర్ విడుదల

హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.



# త్వరలోనే చేసుకుంటా

**నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట**



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్ళెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.




# బెల్లంకొండ మూవీ కిష్కింధపురి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్–మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపింయడం థ్రిల్లింగ్ వైబ్‌ని తిసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.



# దేశానికి రోల్ మోడల్ గా 'భూభారతి'

- భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టం
- మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శన
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా దేశానికి రోల్ మోడల్ గా నిలిచేలా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమలులోకి తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్.నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి మంత్రి పొంగులేటి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను గురించి హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తమ తమ భూ సమస్యలకు సంబంధించి ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురాగా వాటికి భూభారతి చట్టం ద్వారా పరిష్కారం మార్గాలను ఆర్డీఓ రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్ తెలియజేశారు. రైతులు ఈ చట్టానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. పలువురు రైతులు ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న ఇబ్బందులు, భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా లభించనున్న పరిష్కారం గురించి సభా వేదిక వద్ద మంత్రుల సమక్షంలో వివరించారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమలులోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్ర వ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. భూభారతి చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం..విశ్వాసమని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించి హక్కులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సన్న ధాన్యానికి బోనస్ డబ్బులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టు ను ప్రారంభించగా గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టులు పూర్తి చేస్తుందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, రైతన్నలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతుకు భూమికి విడదీయని బంధం ఉంటుందన్నారు. రైతులకు అనేక సందర్భాలలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు, రైతులు, ఎన్నో వర్గాల అభిప్రాయాలు, ఆలోచనల మేరకు చేసినదే ఈ చట్టం అని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి విచారణ జరిపించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సబ్సిడీ రూ. 2.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## సభ సక్సెస్ చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు, యువతకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సభ విజయవంతం చేయడంలో భాగస్వాములైన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## మూడు కుటుంబాలకు రూ.7.90 లక్షలు

### భద్రత చెక్ లను అందజేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన ఏఎస్సై మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేష్ కుటుంబాలకు పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన రూ.7.90 లక్షల విలువ చేసే చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. వారికి ప్రభుత్వం, పోలీస్ శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఎఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు అన్నదానం

**వరంగల్ వాయిస్, కొత్తవాడ :** వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలోని 22వ డివిజన్ లో రోజువారిగా విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులు ఎండ వేడిమి నుంచి రక్షణ పొందేలా స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి ఆధ్వర్యంలో సోమవారం టోపీలను పంపిణీ చేశారు. అలాగే వేసవి దృష్ట్యా ఒంటి పూట విధులు నిర్వహిస్తున్నందున ఆకలి తీర్చుకొనుటకై భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి మాట్లాడుతూ డివిజన్ లో చెత్తను లేకుండా పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల రక్షణ కొరకు టోపీలను, అలాగే వారికి ఆహారాన్ని కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విధులు నిర్వహించడంతో ఎండ, ఆకలి బాధ తీర్చుటకు ఈ చర్యలు చేపట్టినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని కార్మికుల పరిరక్షణకై తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్ వైజర్ పి.భాస్కర్, జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com